క్లుప్తంగా

గ్రంథాలయ సంస్థ చైర్మన్‌కు సన్మానం



పాన్‌గల్: జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన గోవర్ధన్‌సాగర్‌ను మండల కాంగ్రెస్ నాయకులు గురువారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. మండల అభివృద్ధికి తన వంతు తోడ్పాటునందించాలని కోరారు. కార్యక్రమంలో బ్రహ్మయ్య, రాముయాదవ్, సింగోటం, హన్మంతు, నిరంజన్‌యాదవ్, పరశురాముడు, రవి తదితరులు పాల్గొన్నారు.

చౌడేశ్వరి ఆలయంలో పూజలు



వనపర్తిటౌన్: పౌర్ణమిని పురస్కరించుకొని గురువారం చౌడేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. అమ్మవారి మూలవిగ్రహానికి, నిలువెత్తు మూర్తికి, శ్రీ చక్రానికి అభిషేకాలు నిర్వహించారు. మహిళలు సామూహిక కుంకుమార్చన చేశారు. అమ్మవారికి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, పుర చైర్మన్ మహేష్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శివపార్వతుల కల్యాణమహోత్సవం



కొత్తకోట రూరల్: మండలంలోని కానాయపల్లి శివారులో గల శ్రీదత్తకోటిలింగేశ్వర స్వామి ఆలయంలో గురువారం ఆదిదంపతులైన శివపార్వతుల కల్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. శివపార్వతులకు అర్చకులు తలంబ్రాలు పోయగా ఆడపడులు అమ్మవారికి వడిబియ్యం పోశారు. ఆలయానికి వచ్చిన భక్తులకు నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందించడంతో పాటు అన్నదానం చేశారు.

ఉమ్మడి జిల్లా జట్టుకు విద్యార్థి ఎంపిక



ఆత్మకూర్: ఉమ్మడి మహబూబ్‌నగర్ అండర్ 17 వాలీబాల్ జట్టుకు స్థానిక బాలికల పాఠశాల పదో తరగతి విద్యార్థిని దివ్య ఎంపికయ్యింది. గురువారం వనపర్తిలో జరిగిన జిల్లాస్థాయి అండర్ 17 వాలీబాల్ పోటీల్లో ఆత్మకూర్ జట్టు రెండో బహుమతిని సాధించారు. ఈ సందర్భంగా ఎంఈఓ కొండాపురం బాలరాజు, ఫిజికల్ డైరెక్టర్ సంతోషి, కోచ్ ఖాదర్ దివ్యను అభినందించారు.

విద్యార్థి జీవితం నాశనం చేయడం తగదు

ఖిల్లాఘనపురం: ఎలాంటి తప్పు చేయని ఓ నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థి జీవితాన్ని నాశనం చేయడం పోలీసులకు తగదని మాజీ ఎంపీపీ కృష్ణానాయక్, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు సామ్యానాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. మండలంలోని మానాజీపేటకు చెందిన భూతగాదాల్లో మాజీ సర్పంచు సతీష్‌కుమార్‌పై దాడి చేయడం బాధాకరమన్నారు. ఈ విషయంలో ఆయనకు తాము మద్దతుగా ఉంటామన్నారు. ఇదే సమయంలో సతీష్‌కుమార్‌పై దాడి చేసిన వ్యక్తులు కనిపించకుండా పోవడంతో పోలీసులు పరారీలో ఉన్న వ్యక్తి కుమారుడు మెడిసన్ చదువుతున్న రాజనాల పృథ్వీరాజ్‌ను తీసుకొచ్చి, ఒత్తిడికి గురి చేసి రిమాండ్ చేయడం సరికాదన్నారు. ఘటన జరిగిన సమయంలో విద్యార్థి అక్కడ లేడనే విషయం గ్రామంలో అందరికీ తెలుసన్నారు. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి పోలీసులు ఇలాంటి చర్యలు తీసుకోవడం వలన ప్రజలకు పోలీసు వ్యవస్థపై నమ్మకం పోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాళ్ల కృష్ణయ్య, బుచ్చిబాబుగౌడ్, మన్యంగౌడు, క్యామ వెంకటేష్, రాజ్‌కుమార్, చిన్న అంజనేయులుగౌడు, అంజనేయులు, శరత్‌కుమార్ పాల్గొన్నారు.





పాన్‌గల్‌లో డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి



నాగరాలలో..



పామిరెడ్డిపల్లిలో..



మూలమళ్లలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

వాల్మీకి మహర్షి జీవితం ఆదర్శం

సాక్షి, నెట్‌వర్క్: వాల్మీకి జీవిత చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, హైందవ ధర్మాన్ని విశ్వసించే వారు రామాయణం తప్పనిసరిగా చదవాలని డీసీసీబీ చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం వాల్మీకి జయంతిని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. అనంతరం యువకులు పుర వీధుల్లో ర్యాలీలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావు, చైర్‌పర్సన్ గాయత్రి, వాల్మీకి జేఏసీ రాష్ట్ర చైర్మన్ మండ్ల రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి కొత్తబోయ శేఖర్, శ్రవణ్‌కుమార్, మహేందర్, డా.పగిడాల శ్రీనివాసులు, మాజీ జెడ్పీటీసీ రవికుమార్, జగ్గారి శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.



సోళీపురంలో వాల్మీకి జయంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సంఘం సభ్యులు



చిన్నంబావిలో..



ఖిల్లాఘనపురంలో..



దేవరపల్లిలో..



పెబ్బేరులో..



శంకరమ్మపేటలో..



అజ్జకొల్లులో..



గోపాలపేటలో..



ఆత్మకూర్‌లో..



వనపర్తిలో ఎమ్మెల్యే మేఘారెడ్డి



మూలమళ్లలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



కొత్తకోటలో ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

బాలపీర్ల దర్గా అభివృద్ధికి రూ.కోటి మంజూరు

రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

పాన్‌గల్: మండల కేంద్రం సమీపంలోని బాలపీర్ల దర్గాలో మౌలిక వసతుల కల్పనకు రూ.కోటి మంజూరు చేస్తున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటించారు. గురువారం సాయంత్రం మండల కేంద్రంలోని మహబూబ్ సుభాని దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం మాట్లాడుతూ.. మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్న బాలపీర్లా దర్గాను అన్నివిధాలుగా అభివృద్ధి చేయాలని, మోడల్‌గా తీర్చిదిద్దాలని స్థానిక నాయకులకు సూచించారు. అంతకుముందు గ్రామానికి చెందిన యాదవ సంఘం ఆధ్వర్యంలో దర్గా వద్ద కందూరు చేసి గ్రామస్తులకు అన్నదానం చేశారు. మంత్రి వెంట రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, మండల నాయకులు రవికుమార్, రాముయాదవ్, బ్రహ్మయ్య, భాస్కర్‌యాదవ్, బాలరాజుయాదవ్, మైనార్టీ నాయకులు జైనుల్లా, ఖలీల్, ఇలియాస్ తదితరులు ఉన్నారు.



దర్గాలో మంత్రి జూపల్లి కృష్ణారావు తదితరులు

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

వనపర్తి రూరల్: పెండింగ్‌లో ఉన్న ఐదు నెలల వేతనాలు వెంటనే విడుదల చేయాలని గురువారం తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జిల్లా యూనియన్ సీఐటీయూ అనుబంధంతో వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రాజెక్టు కార్యాలయం ఎదుట మినీ అంగన్‌వాడీ టీచర్లు ధర్నా చేశారు. అనంతరం అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్టా ఆంజనేయులు మాట్లాడుతూ మినీ అంగన్‌వాడీ టీచర్లు 2024లో అనేక సందర్భాలుగా దశలవారిగా వారు పోరాటాలు నిర్వహించగా ఫలితంగా జిల్లాలోని 42 మినీ అంగన్‌వాడీ కేంద్రాలను ప్రధాన అంగన్‌వాడీ కేంద్రాలుగా గుర్తిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. 2024 జనవరిలో రాష్ట్ర ప్రభుత్వం టీచర్లుగా ప్రమోషన్ ఇచ్చి నేటికీ ఆ ప్రమోషన్, జీతాలు చెల్లించలేదన్నారు. కార్యక్రమంలో ప్రాజెక్టు అధ్యక్షురాలు జ్యోతి, ప్రధాన కార్యదర్శి నారాయణమ్మ, సుమతి, టీచర్లు కవిత, లక్ష్మి, పుష్పలత, చంద్రకళ, సరిత, లక్ష్మి, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

పరిహారం చెల్లింపునకు భూ పత్రాల సేకరణ

ఖిల్లాఘనపురం: అప్పారెడ్డిపల్లి శివారులోని మైనర్ కాల్వకు భూములు కోల్పోయిన రైతుల నుంచి వివరాలను సేకరించినట్లు భూసేకరణ డిప్యూటీ తహసీల్దార్ స్వప్న తెలిపారు. గురువారం అప్పారెడ్డిపల్లి గ్రామ పంచాయతీ వద్ద రైతులతో సమావేశం ఏర్పాటు చేసి కాల్వకు భూములు కోల్పోయిన రైతుల జాబితాను చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కమాలోద్దీన్‌పూర్ బ్రాంచ్ కెనాల్ నుంచి అప్పారెడ్డిపల్లి మర్రిచెరువుకు సాగునీరు అందించేందుకు తవ్విన మైనర్ కాల్వకు అప్పారెడ్డిపల్లి గ్రామ శివారులో 19 ఎకరాల 16 గుంటల భూమిని సేకరించినట్లు తెలిపారు. ఈ భూములకు సంబంధించి అవార్డు నిమిత్తం రైతుల నుంచి ఆర్‌ఓఆర్, భూమి పాసుపుస్తకం, ఆధార్ జిరాక్సులతో పాటుగా నష్టపరిహారం అందించేందుకు రైతుల బ్యాంక్ ఖాతాలను సేకరించామన్నారు.

బీఆర్‌ఎస్ పాలనలోనే ముదిరాజ్‌లకు సంక్షేమ ఫలాలు

ఖిల్లాఘనపురం: బీఆర్‌ఎస్ పాలనలోనే ముదిరాజ్‌లకు సంక్షేమ ఫలాలు అందాయని మాజీ వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మామిడిమాడలో రూ.16 లక్షలతో నిర్మించిన ముదిరాజ్ సంఘం భవనాన్ని గ్రామ సంఘం అధ్యక్షుడు కంపిళ్ల లక్ష్మయ్య, మండల అధ్యక్షుడు సాయిలు, స్థలదాత రాజేందర్‌రెడ్డి ప్రారంభించగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ముదిరాజ్‌లు ఆర్థికాభివృద్ధి సాధించేందుకు తాము ఉచితంగా చేపపిల్లల పంపిణీ చేయడంతో పాటు చెరువుల మరమ్మతులు, పెబ్బేరులో మత్స్య కళాశాల, అవసరమైన సామగ్రి అందించామని చెప్పారు. ఈ ఏడాది వర్షాకాలం ముగుస్తున్నా ఇప్పటి వరకు ఉచిత చేపపిల్లలను అందించలేని స్థితిలో ప్రభుత్వం ఉందని ఆరోపించారు.



ముదిరాజ్ సంఘం భవన ప్రారంభోత్సవంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

వాల్మీకి జీవితం ఆదర్శనీయం..

వాల్మీకి మహర్షి జీవితం ఆదర్శనీయమని మాజీ వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. వాల్మీకి జయంతి సందర్భంగా గురువారం మండలంలోని షాపురం గ్రామంలో వాల్మీకి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బుధవారం ఆవిష్కరించిన పండుగ సాయన్న విగ్రహం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కృష్ణానాయక్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సామ్యానాయక్, రాళ్ల కృష్ణయ్య, మాజీ సర్పంచులు బాలాంజనేయులుగౌడ్, మన్నెంగౌడ్, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు సాయిలు, లక్ష్మయ్య, ఉపాధ్యక్షులు తిరుపతయ్య, ప్రధాన కార్యదర్శి రవి, ఆంజనేయులు, గొడుగు సత్యం, లక్ష్మణ్, వెంకటయ్య, రాములు, గోపాల్, నాగన్న, కృష్ణయ్య, లక్ష్మయ్య పాల్గొన్నారు.

బాల్యవివాహాలు చేస్తే కఠిన చర్యలు

వనపర్తి టౌన్: చిన్న వయస్సులో బాలబాలికలకు పెళ్లి చేస్తే బాల్యవివాహ నిరోధక చట్టం కింద కఠిన చర్యలు ఉంటాయని, ప్రాథమిక దశ నుంచే బాలబాలికలు అవగాహన కలిగి ఉండాలని అసిస్టెంట్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీదేవి అన్నారు. న్యాయ విజ్ఞాన సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం నాగవరంలోని సింధూజ విద్యాలయంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. బడిఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలని. ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తే బాలకార్మిక నిర్మూలన చట్టం అంగీకరించదన్నారు.

నిందితులకు రిమాండ్



చిన్నంబావి: అమాయక ప్రజలను స్కీంల పేరుతో మోసం చేసి డబ్బులు కాజేసిన ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్‌ఐ రమేష్ తెలిపారు. చిన్నంబావి మండలంలో తిరుమల ఎంటర్ ప్రైజెస్ పేరుతో లక్కీ డ్రా అని ప్రజలను మోసం చేసిన ఐదుగురు నిందితులను గురువారం అరెస్ట్ చేసి కోర్టులో హాజరపర్చగా.. వారిని రిమాండ్‌కు పంపినట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు ఇంకా ఏమైనా ఉంటే తమకు సమాచారం ఇవ్వాలని, ప్రజలను మోసం చేసే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

బాధితులకు సెల్‌ఫోన్లు అందజేత

వనపర్తి రూరల్: పెబ్బేరు మండలంలోని పాతపల్లికి చెందిన దేవేందర్, పెబ్బేరు పట్టణానికి చెందిన వెంకటయ్య, చెలిమిల్లకు చెందిన పర్వతాలు, తోమాలపల్లికి చెందిన దస్తగిరి సెల్‌ఫోన్లు పోగొట్టుకొని పెబ్బేరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా సెల్‌ఫోన్ల ఆచూకీని గుర్తించి రికవరీ చేశామని ఎస్‌ఐ హరిప్రసాద్‌రెడ్డి తెలిపారు. గురువారం పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ బాధితులకు సెల్‌ఫోన్లు అందజేశారు.

ఇద్దరు వ్యక్తుల బైండోవర్

ఆత్మకూర్: పొలం విషయంలో తరుచూ గొడవలు పడుతున్న ఇద్దరు వ్యక్తులను గురువారం బైండోవర్ చేసినట్లు ఎస్‌ఐ నరేందర్ తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని ఖనాపూర్‌కు చెందిన ఆంజనేయులు, జయరాములు మధ్య స్థల వివాదం ఉండడంతో ఇద్దరిపై గతంలో కేసులు నమోదు అయ్యాయన్నారు. తహసీల్దార్ ఎదుట ఇరువురిని బైండోవర్ చేసినట్లు తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలి

అమరచింత: సమస్యలను పరిష్కరించాలంటూ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం ఎంఈఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా తెలంగాణ ప్రగతిశీల మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ ప్రతినెల బిల్లులు ఇవ్వాలని, జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. వర్కర్స్‌కు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. మెస్, గుడ్డు బిల్లులు పెంచాలంటూ ఎంఈఓ భాస్కర్‌సింగ్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు గోవిందమ్మ, సంధ్య, రాజమ్మ, కృష్ణమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

వైద్యుల సూచనలు పాటించాలి

పాన్‌గల్: గర్భిణులు వైద్యుల సూచనలను పాటిస్తూ క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని పీహెచ్‌సీ డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో ఆరోగ్య విషయాలపై గర్భిణులకు అవగాహన కల్పించారు. పీహెచ్‌సీలోనే కాన్పులు చేయించుకొని ప్రభుత్వం నుంచి అందే పథకాలు, 108 వాహనాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యం కోసం పండ్లు, ఆకుకూరలు, పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. పీహెచ్‌సీలో కాన్పుల సంఖ్య పెరిగే విధంగా సిబ్బంది గ్రామాల్లో గర్భిణులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. సమావేశంలో ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్లు తారశంకర్, నాగరాజు, జేబీ లారెన్స్, ఆశా కార్యకర్తలు, గర్భిణులు పాల్గొన్నారు.

ఎల్వోసీ అందజేత

వనపర్తి రూరల్: పెబ్బేరు మండలంలోని పెంచికలపాడుకు చెందిన రజినిబాబు అనారోగ్యంతో బాధపడుతూ.. వైద్య ఖర్చుల కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ విషయాన్ని గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు శేఖర్ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఆయన రూ.5 లక్షల ఎల్వోసీని మంజూరు చేయించి, కాపీని గురువారం హైదరాబాద్‌లో బాధితుడికి అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్‌యాదవ్, పట్టణ అధ్యక్షుడు వెంకట్రాములుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.



బాధితుడికి ఎల్వోసీ కాపీ అందజేస్తున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి


మదనాపురం వంతెన పనులు పూర్తి చేయాలి

వనపర్తి: జిల్లాలో రోడ్లు భవనాల శాఖ ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనులు పూర్తి చేయడంలో వేగం పెంచాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులకు సూచించారు. మదనాపురం వంతెన పనులు త్వరగా పూర్తి చేయాలని, ఆర్‌అండ్‌బీ ఇంజినీర్‌ను ఆదేశించారు. కేడీఆర్ పాలిటెక్నిక్ కళాశాల వెనుక భాగంలో వసతి గృహాల ఏర్పాటుకు సంబంధించిన మరమ్మతు పనులు చేపట్టాలన్నారు. వనపర్తి బైపాస్ రోడ్డు కోసం 8 కిలోమీటర్ల భూసేకరణపై గూగుల్ ఎర్త్ ద్వారా పరిశీలించారు. ఘనపూర్ రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డుపై ఉన్న దర్గా, ఆలయం తొలగించి పనుల్లో వేగం పెంచాలని సూచించారు. బిజినేపల్లి రోడ్డు విస్తరణలో భాగంగా మిగిలిపోయిన పనులు పూర్తి చేయాలన్నారు. పాన్‌గల్ రోడ్డు విస్తరణకు సంబంధించి భూసేకరణపై చర్యలు తీసుకోవాలని, ఆక్రమణలు చేసిన వారికి నోటీసులు జారీ చేయాలన్నారు. అదేవిధంగా పెబ్బేరు రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

మెడిసిన్ స్టోర్ భవనం పరిశీలన

మర్రికుంట సమీపంలో నిర్మిస్తున్న మెడికల్ కళాశాల వద్ద రూ.2.6కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన సెంట్రల్ మెడిసిన్ స్టోర్ భవనాన్ని కలెక్టర్, అదనపు కలెక్టర్ పరిశీలించారు. భవనం వినియోగంలోకి తీసుకురావడానికి గల ఇబ్బందులపై కాంట్రక్టర్‌ను ప్రశ్నించారు. పనులు పూర్తి అయినప్పటికీ కేవలం రోడ్డు మార్గం సరిగ్గా లేనందున పెండింగ్‌లో ఉంచినట్లు కాంట్రాక్టర్ తెలిపారు. జిల్లాకు నేరుగా రావాల్సిన మెడిసిన్ స్టోర్ లేకపోవడం వల్ల మహబూబ్‌నగర్ జిల్లాకు వెళ్లి అక్కడి నుంచి జిల్లాకు రావడానికి తీవ్ర ఆలస్యం అవుతుందన్నారు. రోడ్డుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి ఇవ్వాలన్నారు. రోడ్డు పూర్తి చేసి పది రోజుల్లో భవనం వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

వైభవంగా పాండురంగస్వామి బ్రహ్మోత్సవాలు



పాండురంగస్వామి రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

ఆత్మకూర్: మండలంలోని మూలమళ్లలో శ్రీపాండురంగస్వామి బ్రహ్మోత్సవాలు వైభోవపేతంగా కొనసాగించి, స్వామివారి రథోత్సవం కనులపండువగా నిర్వహించారు. అలాగే స్వామివారి ఊరేగింపులో భజనమండలి ఆధ్వర్యంలో కీర్తనలు ఆలపించారు. ప్రత్యేక పూజలు, మహామంగళహారతి, ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయప్రదాన అర్చకుడు శ్రీధర్‌జ్యోషి, నిర్వాహకులు యుగంధర్‌రెడ్డి, నారాయణరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, వినయ్‌కుమార్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ఆనంద్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, భీమన్న, రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేల పూజలు..

శ్రీపాండురంగస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, రాష్ట్ర గీతకార్మిక డిపార్ట్‌మెంట్ చైర్మన్ కేశం నాగరాజుగౌడ్ వేర్వేరుగా ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలను శేష వస్త్రాలతో సత్కరించి తీర్థప్రసాదాలను అందించారు. కార్యక్రమంలో అయ్యూబ్‌ఖాన్, రహ్మతుల్లా, పరమేష్, తులసీరాజ్, నల్గొండశ్రీను, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పారదర్శకంగా చేపట్టాలి

ఆత్మకూర్: ప్రభుత్వం చేపట్టనున్న ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు, ఎంపికలపై పూర్తి పారదర్శకంగా కార్యక్రమాలను చేపట్టాలని సీపీఐ జిల్లా కార్యదర్శి విజయరాములు అన్నారు. గురువారం స్థానిక మార్కెట్‌యార్డులో సీపీఐ మండల కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి లబ్ధిదారుల ఎంపిక కమిటీల్లో అన్ని పార్టీల వారికి ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. అలాగే మండలంలోని గ్రామాల్లో సమస్యలు తాండవం చేస్తున్నాయని, గ్రామ సభలు ఏర్పాటు చేసి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లాకార్యదర్శి శ్రీహరి, మండల కార్యదర్శి రాబర్టు, నాయకులు సీఎన్‌శెట్టి, లింగన్న, ఆంజనేయులు, బాలకృష్ణ, మహేందర్, బాలరాజు, భీమన్న, చెన్నప్ప, గోవర్ధన్ తదితరులు ఉన్నారు.